# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

గురువారం 29-1-2026 పేజీలు : 8




### నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన


## జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 28 (ప్రజాజ్యోతి) :**
నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం నుండి మున్సిపల్ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభం అయినందున జనగామ మున్సిపల్ కార్యాయలయం, స్టేషన్ ఘన్‌పూర్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ ప్రాంతాలను బుధవారం అదనపు కెక్టర్ పర్యటించి నామినేషన్ల స్వీకంణ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జనగామ మున్సిపాలిటీలో 30 వార్డులకు ఎన్నికలు నిర్వ?హించనున్నందున అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు ఇబ్బందులు క?లుగకుండా ఒక్కొక్క వార్డుకు మూడు కౌంటర్ల చొప్పున 10 కౌంటర్లు, స్టేషన్ ఘన్ పూర్‌లో మొత్తం18 వార్డులు ఉంద?గా, ఒక్కొక్క వార్డుకు మూడు నామినేషన్ కౌంటర్ల చొప్పున 6 కౌంటర్లను ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. ఈ నెల 30వ తేది వరకు నామినేష్నన్లు స్వీకరిస్తామని తెలిపారు.

మిగతా 5లో...

### క్యాలెండర్‌ను ఆవిష్కరించిన

## ఎమ్మెల్యే గండ్ర



మిగతా 3లో...



### కదిలొచ్చిన కల్పవల్లి గద్దలపై

# కొలుదిరిన కన్నెపల్లి వెన్నెలమ్మ

- ఆదివాసి సాంప్రదాయాలతో ప్రత్యేక పూజలు
- తల్లి రాకతో ముందు వరం పట్టిన భక్తులు
- గద్దల పైకి చేరిన సారలమ్మ పగిడిద్దరాజు గోవిందరాజు



**ఏటూరు నాగారం జనవరి 28 ప్రజా జ్యోతి :**
భక్తుల కొంగుబంగారం కన్నెపల్లి వెన్నెలమ్మ ముద్దుల గారాల పట్టి కోట్లాదిమంది భక్తుల ఇలవేల్పు సారలమ్మ మేడారంలోని గద్దలపై కొలువుదిరింది. సారలమ్మ గద్దెకు చేరడంతో జాతర మొదటి ఘట్టం ప్రారంభమైంది. బుధవారం ఉదయమే కన్నెపల్లి ఆడబిడ్డలంతా సారలమ్మ దేవాలయానికి వెళ్లి శుద్ధిచేసి అందంగా అలంకరించి ముస్తాబ్ చేశారు.

మిగతా 4లో...



### ఎమ్మెల్యే నాగరాజు సమక్షంలో విద్యావేత్త

## దామోదర్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

**దామోదర్‌కు కాంగ్రెస్ పార్టీలో**

**సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ**

**వర్ధన్నపేట జనవరి 28, ప్రజా జ్యోతి :**
వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల కార్యలయం లో ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.తొలుత ఎమ్మెల్యే నాగరాజు, జిల్లా అధ్యక్షుడు అయూబ్ సమక్షంలో పట్టణ కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త, ఉన్నత విద్యావంతు ఈగ దామోదర్ ని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానించారు.

మిగతా 3లో...

# మినీ మేడారం జాతరను ప్రారంభించిన ఎమ్మెల్యే



**ప్రజాజ్యోతి-మొగుళ్ళపల్లి (జనవరి 28):** మండలంలోని ములకలపల్లి, మొగుళ్ళపల్లి గ్రామాల మధ్య పెద్ద వాగు ఒడ్డున ప్రకృతి ఒడిలో జరిగే మినీ మేడారం జాతరను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బుధవారం ప్రారంభించి, సమ్మక్క, సారలమ్మ తల్లులను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వనదేవతలను దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని, కోరిన కోరికలు తీరుస్తూ ప్రజల కష్టాలను నెరవేరుస్తున్న గిరిజన ఆదివాసీ దైవం సమ్మక్క, సారలమ్మలని అన్నారు. మునుపెన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో జరిగే అన్ని మినీ మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలకు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అనంతరం జాతరలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్,సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జాతర ఉత్సవ కమిటీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి ఆలూరి గంగాధర్ రావు, చదువు అన్నారెడ్డి, మొగుళ్ళపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ రవీందర్, ములకలపల్లి గ్రామ సర్పంచ్ గాదం శ్రీవాణి రమేష్,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, అధికారులు జాతర ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతర ఏర్పాట్లు అభినందనీయం

**భక్తుల హర్షం-తక్కువ సమయంలో దర్శనశీ క్యూ లైన్ ఇబ్బందులు లేవు**



**ఏటూర్ నాగారం జనవరి 28 ప్రజా జ్యోతి :** సమ్మక్క--సారలమ్మ మేడారం మహాజాతర సందర్భంగా ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం చేపట్టిన ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈసారి మేడారంలో తక్కువ సమయంలో దర్శనం జరుగుతోందని, భారీ రద్దీ ఉన్నప్పటికీ ఎక్కడా తొక్కిసలాటలు జరగకుండా, క్యూ లైన్లోఇబ్బందులు లేకుండా దర్శనం సాఫీగా సాగుతోందని భక్తులు పేర్కొంటున్నారు.క్రమపద్ధతిలో ఏర్పాటు చేసిన క్యూ లైన్లు, పోలీసులు, వాలంటీర్ల నిరంతరం మార్గనిర్దేశం చేయడంతో దర్శనానికి ఎక్కువ సమయం పట్టడం లేదని తెలిపారు. గత జాతరలతో పోలిస్తే ఈసారి ఏర్పాట్లు మరింత మెరుగ్గా ఉన్నాయని, స్వల్ప వ్యవధిలోనే దర్శనం పూర్తవుతోందని భక్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.అలాగే, మేడారం చేరే రహదారులు వెడల్పుగా, సౌకర్యంగా ఉండటంతో వాహనాల రాకపోకలు సులభంగా సాగుతున్నాయని, ట్రాఫిక్ సమస్యలు చాలా వరకు తగ్గాయని భక్తులు తెలిపారు. పార్కింగ్ ప్రాంతాల నుంచి గద్దెల వరకు స్పష్టమైన దారి సూచనలు ఏర్పాటు చేయడంతో దారి తప్పే పరిస్థితి లేకుండా ఉందని పేర్కొన్నారు.భారీగా భక్తులు తరలివస్తున్నప్పటికీ వైద్య సేవలు, తాగునీటి సౌకర్యాలు, పరిశుభ్రత, భద్రతా చర్యలు అన్నీ సమర్థవంతంగా అమలవుతున్నాయని భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా వైద్య సిబ్బంది, అంబులెన్సులు అందుబాటులో ఉండటం భక్తులకు భరోసానిస్తోందని తెలిపారు.మొత్తంగా, భక్తుల సౌకర్యాన్ని ప్రధానంగా తీసుకుని ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం చేపట్టిన ఏర్పాట్లు ప్రశంసనీయమని, అధికారుల సమన్వయంతో ఈసారి మేడారం జాతర ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో సాగుతోందని భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆత్మకూరు లో మేడారం భక్తులకు 'ఉచిత అన్నదాన శిబిరం'

**ప్రారంభించిన సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు దంపతులు**

**హర్షం వ్యక్తం చేసిన వేలాది భక్తులు**

**అన్న దానం మహా పుణ్యం అని కొనియాడిన సర్పంచ్ దంపతులు**





**ఆత్మకూరు, జనవరి 28 (ప్రజాజ్యోతి):** మేడారం వెళ్లే భక్తులకు మహా అన్నదానం చేయడం గొప్ప సంకల్పమని ఆత్మకూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ దంపతులు పర్వతగిరి మహేశ్వరి రాజు అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రం జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న సూర్యమెస్ నిర్వాహకులు శశిధర్ దంపతుల ఆధ్వర్యంలో బుధవారం నుంచి శుక్రవారం వరకు మేడారం వెళ్లే భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించగా సర్పంచ్ దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులు మహేశ్వరి రాజు మాట్లాడుతూ.. గత ఆరు సంవత్సరాలుగా ప్రతి జాతర సమయంలో మూడు రోజులు జాతరకు వెళ్లే వేల మంది భక్తులకు సూర్య మెస్ నిర్వాహకులు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. భక్తులు సద్వినియోగం చేసుకోవాలని పార్కింగ్ స్థలాలను సైతం ఏర్పాటు చేసినట్లు శశిధర్ తెలిపారు. ఆర్టీసీ సిబ్బంది భక్తులు ఆగి భోజనం చేసి వెళ్లారు. ఈ ఉచిత అన్నదాన శిబిరంలో భోజనం చేసిన వేదాద్రి మంది భక్తులు అన్నదాతలను ఆశీర్వదించి హర్ష వ్యక్తం చేశారు. అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని సర్పంచ్ దంపతులు అన్నదాతలను కొనియాడారు. వేలాది మంది భక్తుల సౌకర్యార్థం గత కొన్ని సంవత్సరాలుగా అన్నదానం చేస్తున్న వీరిని గ్రామస్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భయ్యా కుమారస్వామి, తాళ్ల కిరణ్, మిర్యాల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక ఎన్నికల ఇన్ చార్జిగా గోలి రాజేశ్వరరావు నియామకం



**ఎల్కతుర్తి జనవరి 28 (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఇనగాల వెంకట్రాంరెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 17, 19 కౌన్సిలర్ వార్డులకు ఎన్నికల ఇన్?చార్జిగా ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్ గోలి రాజేశ్వరరావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా మాజీ సింగిల్ విండో చైర్మన్ గోలి రాజేశ్వరరావు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించినందుకు హుస్నాబాద్ ఎమ్మెల్యే రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఇనగాల వెంకట్రాంరెడ్డి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి గోలి రాజేశ్వరరావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తానని ఆయన తెలిపారు.

# అగ్రంపాడు జాతరలో కొలువుదీన సారలమ్మ

**సమ్మక్క తల్లి స్వగ్రామమైన 'రాగపురం' లో మొదలైన జాతర**

**వేలాది మంది భక్తుల కోలాహలం మధ్య సారలమ్మ రాక**

**మొక్కులు చెల్లిస్తున్న భక్తులు**

**ఆత్మకూరు, జనవరి 28 (ప్రజాజ్యోతి):** మినీ మేడారం గా పిలవబడే హన్మకొండ జిల్లా అగ్రంపాడు సమ్మక్క సారలమ్మ జాతరలో మొదటి ఘట్టం ప్రారంభమైంది. సమ్మక్క తల్లిగారి స్వగ్రామమైన రాగపురం (ప్రస్తుత అగ్రంప్పాడు) లో జాతర ప్రారంభమైంది. అగ్రంప్పాడు ఎంతో ప్రత్యేకమైన ప్రాధాన్యత కలిగి ఉంది. ఇక్కడ మొక్కులు చెల్లిస్తే కోరిన కోరికలు తీరుతాయనే గొప్ప నమ్మకం భక్తులలో ఉంది. దీంతో అగ్రంపాడు జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివస్తూ.. తమ మొక్కులు చెల్లిస్తున్నారు. బుధవారం సారలమ్మ తల్లిని ఎంతో అట్టహాసంగా వేలాదిమంది భక్తుల మధ్య తీసుకొచ్చి పూజార్లు కొలువు తీర్చారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించిన పూజారులు ముందుగా బొంతలపల్లి సత్యం గారి ఇంటి నుండి ఘటం కుండలు తీసుకువచ్చి మొదటి ఘట్టాన్ని ప్రారంభించారు. కంక వనం తీసుకువచ్చి ఉదయం నుంచి పూజలు నిర్వహించి జాతరను ప్రారంభించారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య రెండు దఫల రోప్ పార్టీ ఎంతో శ్రమకోర్చి సారలమ్మ అమ్మవారిని గద్దెలపైకి  పైకి చేర్చారు. వేలాదిమంది భక్తులు అమ్మవారు గదుల పైకి చేరుతున్న సమయంలో.. ఒక్కసారి తరించాలనే స్ఫూర్తితో దూసుకు వస్తున్నప్పటికీ పోలీసులు ఎంతో సమయస్ఫూర్తి తో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూసుకుంటూ.. అమ్మవారిని గద్దెలపైకి చేర్చే వరకు భక్తులను కంట్రోల్ చేస్తూ ముందుకెళ్లారు. రెవెన్యూ, పంచాయతీ రాజ్, పోలీస్ వివిధ డిపార్ట్మెంట్ వారు విజయవంతంగా సారలమ్మ తల్లి వారిని గద్దల పైకి చేర్చి భక్తులను దర్శించుకునే అవకాశాన్ని కల్పించారు. దీంతో వేలాదిమంది భక్తులు బుధవారం రాత్రి సారలమ్మ వారిని దర్శించుకోవడానికి బారులు తీరారు. భక్తులను కంట్రోల్ చేస్తూ ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలవకుండా పోలీసు వారు ప్రత్యేక చర్యలు తీసుకుంటూ దర్శనానికి వచ్చిన భక్తులకు ఇబ్బందులు కలవకుండా చూసుకున్నారు. నేడు సమ్మక్క తల్లిని గద్దెల పైకి తీసుకు వచ్చే కార్యక్రమానికి పోలీసులు, కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.



# ఎమ్మెల్యే నాగరాజు సమక్షంలో విద్యావేత్త దామోదర్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

**దామోదర్‌కు కాంగ్రెస్ పార్టీలో సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ**

**వర్ధన్నపేట జనవరి 28, ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల కార్యలయం లో ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.తొలుత ఎమ్మెల్యే నాగరాజు, జిల్లా అధ్యక్షుడు అయూబ్ సమక్షంలో పట్టణ కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త, ఉన్నత విద్యావంతు ఈగ దామోదర్ ని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ,వర్ధన్నపేట నియోజకవర్గంలో ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటనను విజయవంతం చేసిన ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు, నాయకులకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు.బుధవారం వర్ధన్నపేటలో ఎమ్మెల్యే నాగరాజు సమక్షంలో విద్యావేత్త దామోదర్? కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా విద్యావేత్త దామోదర్?కు పార్టీలో సముచిత ప్రాధాన్యత కల్పించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పేదల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ప్రజా ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు..రాబోయే వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల్లో 12 వార్డులకు గాను 12 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కౌన్సిలర్ టికెట్లకు విస్తృత పోటీ నెలకొన్నదని, అర్హులైన వారికి టికెట్లు కేటాయిస్తామని తెలిపారు. టికెట్ ఎవరికిచ్చినా పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు..12 వార్డుల్లో 12 వార్డులు గెలిచి వర్ధన్నపేట నుంచి సీఎం రేవంత్ రెడ్డి కి ఘన విజయం గిఫ్ట్‌గా అందిస్తామని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు స్పష్టం చేశారు.ఈ **సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అయూబ్ మాట్లాడుతూ:** వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయూబ్ కోరారు.గత పది సంవత్సరాలుగా జరగని అభివృద్ధి పనులను



కేవలం రెండేళ్లలోనే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతూ వేగంగా ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. ప్రజా ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలిచి అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.వర్ధన్నపేటను మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్నారని ఆయన ప్రశంసించారు..ఈ సందర్భంగా నేడు కాంగ్రెస్ పార్టీలో చేరిన విద్యావేత్త దామోదర్‌తో పాటు ఇతర నేతలకు పార్టీలో సముచిత ప్రాధాన్యత కల్పించేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని మహమ్మద్ ఆయూబ్ తెలిపారు.ఈ మీడియా సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టెస్కాబ్ క్యాబ్ మాజీ చైర్మన్ మార్నెని రవీందర్ రావు, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, డివిజన్ కార్పొరేటర్ల తూర్పాటి సులోచన సారయ్య, జన్ను శీభరాణి అనిల్ కుమార్, మాజీ జడ్పీటిసి బానోతు సింగిలాల్, టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, డివిజన్ అధ్యక్షులు కొంక హరిబాబు, సయ్యద్ ఇంతియాజ్, కాంగ్రెస్ నాయకులు చిటూరి అశోక్, అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, గడ్డం శివరాం ప్రసాద్, దేవకరకొండ అనిల్, కట్కూరి స్వామి, రమేష్ యాదవ్, తో టౌన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరి చూపు మేడారం వైపే మేడారం మహా జాతరకు సర్వం సిద్ధం

**నేటి నుంచి 4 రోజుల పాటు వన జాతర. జన జాతర**



**కన్నాయిగూడెం, జనవరి 28( ప్రజా జ్యోతి ):** ఆసియాఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర ఆదివాసీ కుంభమేళాగా పిలుచుకునే మేడారం మహా జాతర నేటి నుంచి అంగరంగ వైభవంగా జరుగుతుంది.బుధవారం సాయంత్రం సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల రాకతో మహా జాతర మొదలై, ఆ తర్వాత రోజు సమ్మక్క తల్లి గద్దెపై కొలువుదీరుతుంది. దీంతో వన దేవతలతో నిండు జాతర ఆవిష్కృతం కానుంది.మహా జాతరకు నెల రోజుల ముందునుంచే భక్తుల రద్దీ మొదలై,పల్లె, పట్నంం తేడా లేకుండా వాహనాలు మేడారానికి వరుస కడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్?, ఛత్తీస్ గఢ్, ఒడిశా తదితర రాష్ట్రాల నుంచి సైతం భక్తులు పెద్దఎత్తున వన దేవతలను దర్శనం చేసుకోవడానికి బయలుదేరారు.వారాంతాల్లో 8 నుంచి 10 లక్షల మంది భక్తులు సమ్మక్క సారలమ్మ లకు మొక్కులు చెల్లించుకుంటున్నారు.జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించి నిలువెత్తు బంగారాన్ని సమర్పిస్తున్నారు. ఇక గద్దెలపైకి తల్లులు వచ్చేనాటికి ఊళ్లకు ఊళ్లే మేడారానికి తరలి వెళ్లనున్నాయి.మేడారం మహా జాతరను వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం, భారీ స్థాయిలో ఏర్పాట్లు చేసింది.ఆలయ అభివృద్ధి, జాతర ఏర్పాట్ల కోసం రూ 251 కోట్లు వ్యయం చేసింది. మొత్తం 21 శాఖలకు చెందిన 42,027 మంది అధికారులు, సిబ్బంది, మేడారం జాతర విధులు నిర్వహించటమే కాకుండా మరో 2 వేల మంది ఆదివాసీ యువత వాలంటీర్లుగా సేవలందించనున్నారు.జాతర వేళ భక్తుల రద్దీని క్రమబద్ధంగా నియంత్రించేందుకు మేడారం ప్రాంతాన్ని 8 పరిపాలనా జోన్లుగా, 42 సెక్టర్లుగా విభజించారు.ఒక్కో జోన్?కు జిల్లా స్థాయి అధికారి ఇంఛార్జ్?గా వ్యవహరిస్తూ, ఒక్కో సెక్టార్?కు మండల స్థాయి అధికారి బాధ్యతలు నిర్వర్తించేలా చేసారు.ఆలయ ప్రాంగణం, గద్దెలు, జంపన్నవాగు, ఆర్టీసీ బస్టాండ్ వరకు దారులు ఏర్పాటు చేసారు.

# ప్రత్యేక ఆకర్షణగా కోయరాజులు

**మేడారం జాతరలో**



**ఏటూర్ నాగారం ప్రజా జ్యోతి జనవరి ,28** మేడారం మహా జాతర లో ప్రత్యేక ఆకర్షణగా కోయరాజులు.మేడారం జాతర లో ప్రత్యేక ఆకర్షణగా కోయరాజులు నిలుస్తున్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ లను తమ పూర్వీకుల నుండి పూజిస్తున్నా న్నారు. మేడారం ప్రాంతం ఒకప్పుటినుండి కోయ దొరలకు నిలయం అని ప్రతి జాతర సమయంలో సమ్మక్క సారలమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించి చిలుకల గుట్ట, మేడారం అడవి ప్రాంతాల నుండి పలు రకాల చెట్ల బెరడు, వనమూలికలు సేకరించి జాతర లో విక్రయిస్తామని తెలిపారు. ప్రతి జాతర సమయంలో భక్తులు సమ్మక్క సారలమ్మ లకు మొక్కులు చెల్లించిన అంతరం వాళ్లకు ఉన్న రోగ పీడ బాధలు తొలగాలని కోయ దొరలను సంప్రదిస్తారని వారు నమ్మి వచ్చిన భక్తులకు కనుదిష్టి, నారపీడ, ఇంటి కి ఉన్న దిష్టి దోషాలు,మంత్ర,తంత్రాల పీడ బాధలు తొలగాలని పూజ చేసి వనమూలికలు, తాయత్తులు భక్తులకు అందించడం జరుగుతుందన్నరు. సమ్మక్క సారలమ్మ లను నమ్మి కొలిచిన భక్తులకు కోయదారలనమ్మికగా నిలుస్తున్నారు.

# క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గండ్ర

**ప్రజాజ్యోతి-మొగుళ్ల పల్లి (జనవరి 28):** తెలంగాణ వాణి దినపత్రిక ప్రచురించిన 2026 నూతన క్యాలెండర్ ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ బుధవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంచి సమాజాన్ని నిర్మించడంలో పత్రికలు బాధ్యతగా నిలువాలాన్నారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజలకు అందుబాటులో ప్రభుత్వానికి ప్రజలకు వారధిలాగ పనిచేసి ఒక నూతన మంచి సమాజాన్ని నిర్మించడంలో పత్రికలు ఎంతగానో దోహదపడతాయన్నారు. పత్రికలు సమాజానికి దిక్సూచిలా పనిచేయాలని నిష్పక్షపాతంగా వాస్తవాలను ప్రచురించి ప్రజలకు ప్రభుత్వాలకు వార్తల సమాచారాన్ని అందించడంలో పత్రికలుండాలన్నారు. సమాచారాలను నిర్భయంగా తెలియజేస్తూ ప్రజల పక్షాన నిలబడితే ప్రజల మనసుల్లో పత్రికలు ప్రజలకు గుండెల్లో ఎల్లకాలం నిలుస్తుందన్నారు. దినపత్రికలు వాస్తవాలను ప్రచురించి ప్రజల విశ్వాసాన్ని పొందుతూ సమాజానికి మేలు చేసే వార్తలు ప్రచురించి వాస్తవాలను ప్రతిబింబించేలా జర్నలిజాన్ని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సునీత సమ్మక్క సారక్క జాతర కమిటీ ప్రధాన కార్యదర్శి చదువు అన్నారెడ్డి చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి రఫీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆకుతోట కుమారస్వామి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కల్లపల్లి రాజు, పున్నం చందర్ రావు, మొగుళ్లపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ రవీందర్ ముల్కలపల్లి సర్పంచ్ గాదం శ్రీవాణి రమేష్, జిల్లా నాయకులు రాము, రమేష్ ఆయా గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు పాల్గొన్నారు.



# కదిలొచ్చిన కల్పవల్లి గద్దలపై కొలుదిరిన కన్నెపల్లి వెన్నెలమ్మ

**-ఆదివాసి సాంప్రదాయాలతో ప్రత్యేక పూజలు -తల్లి రాకతో ముందు వరం పట్టిన భక్తులు**

**-గద్దల పైకి చేరిన సారలమ్మ పగిడిద్దరాజు గోవిందరాజు**



**ఏటూరు నాగారం జనవరి 28 ప్రజా జ్యోతి :** భక్తుల కొంగుబంగారం కన్నెపల్లి వెన్నెలమ్మ ముద్దుల గారాల పట్టి కోట్లాదిమంది భక్తుల ఇలవేల్పు సారలమ్మ మేడారంలోని గద్దలపై కొలువుదిరింది. సారలమ్మ గద్దెకు చేరడంతో జాతర మొదటి ఘట్టం ప్రారంభమైంది. బుధవారం ఉదయమే కన్నెపల్లి ఆడబిడ్డలంతా సారలమ్మ దేవాలయానికి వెళ్లి శుద్ధిచేసి అందంగా అలంకరించి ముస్తాబ్ చేశారు. తమ ఊరి ఆడబిడ్డను తల్లి దండ్రుల చెంతకు చేర్చేందుకు కన్నెపల్లి గ్రామస్తులంతా సంతోషంగా తమ ఇళ్లను ముస్తాబు చేసుకున్నారు. సారలమ్మ ప్రధాన పూజారి కాకా సారయ్య . ఆధ్వర్యంలో మధ్యాహ్నం నుంచి సాయంత్రం ఏడు గంటల వరకు గుడి నుంచి సారలమ్మ తరలివస్తుంటే తల్లి పాదాల స్పర్శతో తముకున్నటువంటి దీర్ఘకాలిక సమస్యలు. పెళ్లిళ్లు కాని వారు. సంతానం కాని వారికి సంతానం కలుగుతుందనే ప్రగడమైన నమ్మకంతో శివసత్తులు. భక్తులు. తడి బట్టల స్థానాలు చేసి మేడారం వెళ్లేందుకు గుడి ప్రధాన ద్వారం వద్ద నుంచి దాదాపుగా 300 మీటర్ల పొడును దారికి అడ్డమున సాష్టాంగ నమస్కారాలు చేస్తూ. పడుకోగా వారిపై నుంచి సారలమ్మ నడిచివెళ్లి వస్తుండగా దాదాపు గుడి నుంచి కన్నెపల్లి ఊరు నుంచి దారికి అడ్డంగా పడుకుంటూ ఆమె పాదాలను తాగుతూ. తమ కోరికలు నెరవేరాలని మొక్కుకున్నారు. **ఇంటింటికి పలకరించుకుంటూ మేడారంకు:**కన్నెపల్లి గుడి నుంచి బయలుదేరిన సారలమ్మ గ్రామంలోని ప్రతి ఇంటిని తట్టుకుంటూ తన కనుచూపులతోనే వారిని పలకరిస్తూ మేడారం బాట పట్టింది. సారలమ్మ తల్లి వస్తుండగా. డోలి వాయిద్యాలతో. రణ గాన ధ్వనులతో. కొమ్ము బుర్రలతో. గీంకార మైన శబ్దాలు చేస్తూ సారలమ్మ నడిచి వస్తున్న ఘట్టమును చూడటానికి రెండు కన్నులు చాలా అంటే అతిశక్తియే కాదు. మేడారం జాతరను పురస్కరించుకొని సారలమ్మ తల్లి సమ్మక్క తండ్రి పగిడిద్దరాజు చెంతకు చేరేందుకోసం కన్న పెళ్లి గ్రామ బిడ్డలందరూ దూర ప్రాంతాల నుంచి తరలివచ్చారు. ఇంటింటికి హారతులు పడుతూ టెంకాయలు కొడుతూ గిన్నెలతో నీళ్లు పోస్తూ సరలమ్మను తమ ఇండ్లకు ఆహ్వానించారు. **పులకరించిన మేడారం:** సారలమ్మ రాకతోమేడారం పులకరించింది. కన్నెపల్లి నుంచి సారలమ్మ నడిచి వస్తుండగా దారిపొడిన భక్తులు జయ జయ గానాల పలుకుతూ సారలమ్మ తల్లి సల్లంగా చూడమంటూ ఎదురు వెళ్లి స్వాగతం పలికారు. కన్నెపల్లి నుంచి మేడారం వరకు డోలీ వాయిద్యాలు. శివశక్తుల పూనకాలతో సార్లమ్మను స్వాగతం పలుకుతుండగా వారితో కలిసి నడుస్తూ మేడారం చేరుకున్నారు. **జంపన్న ను తడుముతూ:**కన్నెపల్లి నుంచి నడిచి వస్తున్న సార్లమ్మ జంపన్న వాగుకు చేరుకోగానే తనమ యత్వంతో ఊగిపోయింది. తమ్ముడు జంపన్న బాగున్నావ్ అంటూ. తడుముతూ కుశల ప్రశ్నలు వేస్తూ జంపన వాగు నడుచుకుంటూ ముందుకు వెళ్లారు. అక్క సారలమ్మ రాకతో జంపన్న పులకరించిపోయాడు. సారలమ్మ జంపన్న వాగులు అడుగుపెడుతున్న వేళ ఒక సారిగా శివశక్తులు పూణకాలు భక్తుల కోలాహలం తో మారుమోగింది. నా తల్లి సమ్మక్క సారక్క నా తండ్రి జంపన్న అంటూ. శివహతుల పూనకల్తో జంపన్న వాగు దద్దరిల్లింది. **ఆదివాసి సాంప్రదాయాలతో కొలువు దీరిన సారలమ్మ:**సరలమ్మ ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలతో తీసుకువచ్చి గద్దలపై కొలువు తీర్చారు.అంతకు ముందే సారలమ్మ పూజారులు గద్దెలు శుద్ధిచేసి అందంగా పూలతో అలంకరించి సారలమ్మ కోసం ముస్తాబు చేశారు. సమ్మక్క ప్రధాన పూజారికాక సారయ్య ఆధ్వర్యంలో సారాలమ్మ రాత్రి. గద్దపై ప్రతిష్టించారు.

# నర్సంపేట భారత రాష్ట్ర సమితి పార్టీలో భారీ చేరికలు

**ఎన్నికలవేళ మారుతున్న సమీకరణలు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**నర్సంపేట జనవరి 28 (ప్రజా జ్యోతి):** నర్సంపేట పట్టణంలో భారత రాష్ట్ర సమితికి రోజురోజుకు ఎంతో బలం పెరుగుతుంది వివిధ పార్టీల కిలక నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ లో చేరుతుండటంతో పట్టణంలో రాజకీయ వాతావరణం వేడెక్కుతుంది. రాష్ట్ర ఖనిజాభివృద్ధి సమస్త మాజీ డైరెక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వీరాభిమాని వైయస్సార్సీపి నర్సంపేట నాయకుడు నాడం శాంతి కుమార్ తన అనుచరులతో కలిసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. నర్సంపేట మాజీ జడ్పిటిసి పెండెం రాజేశ్వరి, యువ నాయకులు పెండెం శివానంద్, జినుకల రాజు, లాలు నాయక్, రాజు, దినేష్, శ్రీను, తదితరులు నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. నూతనంగా చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పెద్ద సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని రానున్న మున్సిపల్ ఎన్నికల్లో నర్సంపేట ప్రజలు బిఆర్ఎస్కే పట్టం కడతారని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, నాయకులు జిల్లా, నాయకులు నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు

**ఈదులకంటి రవీందర్ రెడ్డి**



**రాయపర్తి జనవరి 28 ప్రజాజ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం,ఊకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బోలేపల్లి యాదగిరి తల్లి ఇటీవల ఆనారోగ్యంతో మరణించగా పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు వారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,ప్రగాఢ సానుభూతి తెలియజేసినరాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి.మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలోఊకల్ గ్రామ సర్పంచ్ లాలమ్మ-హరి సింగ్, మండల పార్టీ ముఖ్య నాయకులు ఉల్లెంగల నర్సయ్య,రెంటాల గోవర్ధన్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్ ఊకల్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బూడిద రవి,మండల నాయకులు డీజే శ్రీను,పీరాని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ సామాగ్రి వితరణ

**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (జనవరి 28):** మండలంలోని కొరికిశాల మోడల్ స్కూల్ విద్యార్థుల విద్యాభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా తీసుకొని కోలిన్ ఏరోస్పేస్ సంస్థ ప్రతినిధుల బృందం బుధవారం మోడల్ స్కూల్?కు సుమారు రెండు లక్షలు విలువైన అవసరమైన గ్రంధాలయ సామగ్రిని వితరణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో బీరువాలు, లైబ్రరీ సదుపాయం, పుస్తకాలు, కంప్యూటర్లు, ఇతర విద్యా ఉపకరణాలు అందజేశారు.అనంతరం ఏరోస్పేస్ సంస్థ సభ్యులు పోలినేని రామారావు, రామకృష్ణ సాగర్, ఇందిరా, మాధురి, అన్షుల్, విశాల్ విద్యార్థులనిద్దేశించి మాట్లాడారు. జఆ౧ కాన్సెప్ట్ ను ( క్యూరియాసిటీ డిసిప్లిన్ మరియు హార్డ్ వర్క్) తెలియజేశారు. విద్యార్థులకు చదువుకు అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు కోలిన్ ఏరోస్పేస్ సంస్థ ముందుకు రావడం అభినందనీయమని పాఠశాల ప్రిన్సిపాల్ తాళ్లపెల్లి రాకేష్ తెలిపారు. సంస్థ అందించే ప్రోత్సాహం విద్యార్థుల్లో జ్ఞానాభివృద్ధి, చదువుపై ఆసక్తి పెంపొందించేందుకు దోహదపడుతుందన్నారు. గ్రంధాలయం విద్యార్థుల భవిష్యత్తుకు పునాదిలాంటిదన్నారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకంలకు గ్యాస్ పొయ్యిని గ్రామ సర్పంచ్ అల్లే విజయ సాంబయ్య ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్లో అడ్మిషన్లు ప్రారంభం

**ప్రజాజ్యోతి-మొగుళ్లపల్లి (జనవరి 28):** మండలంలోని కొరికిశాల మోడల్ స్కూల్లో 2026--27 విద్యా సంవత్సరానికి 6వ తరగతికి గాను 100సీట్లు అలాగే 7,8,9,10, తరగతులలో మిగిలిన సీట్లకు అడ్మిషన్లు ప్రారంభమైనట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తాళ్లపెల్లి రాకేష్ తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన ఆంగ్ల విద్య ను కార్పొరేట్ స్థాయిలో అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన మోడల్ స్కూల్?లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, ఆధునిక సదుపాయాలతో బోధన అందించబడుతుందనిఈ అడ్మిషన్లకు సంబంధించి అర్హత గల విద్యార్థులు ఈ నెల 28 నుండి వచ్చే నెల 28 వరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశానికి సంబంధించిన మరిన్ని వివరాల కు ఝఝఝ.ౖఎర్.వశ్రీఖఅస్త్రుఖు.ౖశ్రీజ.అఅ ని సంప్రదించాలని విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# భక్తులకు దాహార్తి తీర్చేందుకు మిషన్ భగీరథ త్రాగునీరు సౌకర్యం

**ఏటూర్ నాగారం ప్రజా జ్యోతి జనవరి 28:** మేడారం మహా జాతర సందర్భంగాభక్తులకు దాహార్తి తీర్చేందుకు మిషన్ భగీరథ త్రాగునీరు సౌకర్యం ఏర్పాటు మేడారం జాతరలో భక్తుల కోసం సుమారు 150 తాగునీటి వసతులను కల్పించారు. మిషన్ భగీరథ ద్వారా రక్షిత మంచినీటిని సరఫరా చేస్తున్నారు, క్యూలైన్లలో ట్యాప్ ల వద్ద గ్లాసులను అందుబాటులో ఉంచారు. . భక్తులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. దాహార్తి తీర్చుకొని సమ్మక్క సారలమ్మ దర్శించుకుంటున్నారు. జిల్లా యంత్రాంగం మేడారం జాతర భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా పటిష్ట చర్యలు చేపట్టింది.



# మరణించిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్

**చెన్నారావుపేట జనవరి 28(ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామంలో ఇటీవల మరణించిన మేడి తిరుపతి మరణించగా వారి కుటుంబానికి మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గారి సహకారంతో 50కిలోల బియ్యం పంపిణీ చేసిన సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్ మరియు గ్రామ పార్టీ అధ్యక్షుడు మొర్రి కట్టయ్య.ఈ కార్యక్రమంలో లిఉపసర్పంచ్ లింగాల సారంగం,మాజీ ఎంపీటీసీ మొగిలి కేశవ రెడ్డి,వార్డ్ మెంబెర్స్ మరపల వీరాస్వామి,మరారి కట్టయ్య,గుర్రం రవి ,దేవ్ సింగ్, బర్ల యాకయ్య,కుమార స్వామి,మల్లయ్య,మండల వీరాస్వామి,రాము,రాజు,కొమ్మాలు,నారాయణ,సతీష్



బాబు,శ్రీధర్ ,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

# 10 వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు అల్పాహారం అందజేత

**కొడకండ్ల, జనవరి 28 (ప్రజాజ్యోతి) :** పదవ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్న సందర్భంలో విద్యార్థులకు ప్రత్యేక తరగతుల కార్యక్రమం నిర్వహిస్తున్నందున కొడకండ్ల పిఎం శ్రీ జెడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ఉదయం, సాయంత్రం పాఠశాలలోని 33 మంది పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందని, తరగతుల సమయంలో ఉదయం, సాయంత్రం విద్యార్థులకు అల్పాహారం అందజేయబడుతుందని, ఈ సందర్భంగా బుధవారం నుండి వార్షిక పరీక్షల ప్రారంభం వరకు విద్యార్థులకు



ప్రభుత్వం అల్పాహారం అందజేస్తుందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై. కేజియా రాణి తెలిపారు.

# ఏ ఎస్ ఓ రవళి ని ఘనంగా సన్మానించిన ఎన్ హెచ్ ఆర్ సి నాయకులు

**చెన్నారావుపేట జనవరి 28(ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండల ఎమ్మార్వో కార్యాలయంలో ఏ ఎస్ ఓ రవళి కి ఉత్తమ సేవలు అందించినందుకు కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు కావున చెన్నారావుపేట మండల జాతీయ మానవ హక్కుల కమిటీ ఆధ్వర్యంలో ఏ ఎస్ ఓ రవళి ని అభినందించి ఘనంగా సన్మానించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్ మండల అధ్యక్షులు మంద నరేష్ మండల ఉపాధ్యక్షురాలు అలువాల కళ్యాణి ప్రధాన కార్యదర్శి నూనె తిలక్ గాదె తిరుపతి మరియు ఉద్యోగులు ఆర్ ఐ రషీద్ మమత కార్యాలయ సిబ్బంది శివ



తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కలెక్టరేట్ లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు

## ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్


**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 28 (ప్రజాజ్యోతి) :** 2వ సాధాంణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ప్రజలు ఎన్నికల సంబంధించిన సమస్య , సందేహాలను నివృతి, నిబంధనలు ఉల్లంఘనలపై ఫిర్యాదులను హెల్ప్ డెస్క్ కు ఫోన్ చేయవచ్చని అదనపు కలెక్టర్ పిశీకేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ నందు సెల్ 9390830087 నెంబర్ తో హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేశామన్నారు. నామినేషన్ దాఖలు చేసే




అభ్యర్థులు పూర్తి వివరాలకై ఖచ్చితమైన సమాచారం కోసం వివరాలకై హెల్ప్ డెస్క్ ను నెంబర్ను సంప్రదించవచ్చని తెలిపారు. సందేహాలు, సమస్యలు ఉన్నట్లయితే హెల్ప్ డెస్క్ ఫోన్ చేసి పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఎన్నికలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘన జరుగితే ఫిర్యాదులు చేయవచ్చని అన్నారు. హెల్ప్ డెస్క్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ.మొదటిరోజు మూడు నామినేషన్ లు దాఖలు

**వర్ధన్నపేట జనవరి 28, ప్రజా జ్యోతి.** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట పురపాలక సంఘ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ బుధవారం నుంచి ఎన్నికల అధికారులు ప్రారంభించారు. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన అనంతరం ఆయా మున్సిపల్ కేంద్రాల్లో వివిధ పార్టీల అభ్యర్థులు తమ అభ్యర్థిత్వం కోసం ప్రయత్నించారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ తరఫునుంచి 7వ వార్డుకు తిరుపతి సురేష్, 11వ వార్డు నుండి గడ్డం సంతోష్ కుమార్ లు ?నామినేషన్ దాఖలు చేశారు.



2nd ORDINARY ELECTIONS TO MUNICIPALITIES & MUNICIPAL CORPORATIONS, 2026

PROFORMA - I

Report on filing of Nominations for Ward Members

(To be generated through Te-poll and sent every day from the date fixed for receipt of Nominations till the last date for receipt of nominations)

(I.e., from 28.01.2026 to 30.01.2026)

Date: 28/01/2026

| Sl. No. | Name of the District | Name of the ULB | Total No. of Wards | No. of Nominations: No. of Candidates | No. of Nominations Filed | Political Partywise - Total No. of Nominations filed (Cumulative): AAP | BSP | BJP | CPI(M) | INC | AIMIM | BRS | TDP | YSRCP | Recognised Parties in other States & other Registered Political Parties with TGSEC | Independents | Total Nominations filed (As on date) | Whether signed copy submitted Yes/No |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 |
| 1 | Warangal | Wardhannapet | 12 | 3 | 3 | 0 | 0 | 0 | 0 | 1 | 0 | 2 | 0 | 0 | 0 | 0 | 3 | Yes |
| Grand Total | | | 12 | 3 | 3 | 0 | 0 | 0 | 0 | 1 | 0 | 2 | 0 | 0 | 0 | 0 | 3 | |

Asst. District Election Authority & Commissioner
Wardhannapet Municipality

Scanned with OKEN Scanner

కాంగ్రెస్ పార్టీ నుండి 9వ వార్డుకు పెద్దబోయిన దేవేంద్ర నామినేషన్ దాఖలు చేశారు. అభ్యర్థులకు కావలసిన ధ్రువపత్రాల జాబితాను నామినేషన్ కేంద్రం వద్ద ప్రదర్శించారు. ఈ సందర్భంగా అభ్యర్థులు న్నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి నామినేషన్లను దాఖలు చేసేందుకు ప్రయత్నించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగపు అధికారులు పలు పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దస్తగిరిపల్లిలో మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన పెద్ది సుదర్శన్ రెడ్డి



**నల్లబెల్లి, జనవరి 28(ప్రజాజ్యోతి):** నల్లబెల్లి మండల పరిధిలోని దస్తగిరిపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఆవునూరి కొమురయ్య కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బిఆర్ఎస్ యువ నాయకుడు హరీష్?ను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు.?మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇస్తూ పెద్ది సుదర్శన్ రెడ్డి తన వంతుగా 5,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే?గ్రామ సర్పంచ్ రమేష్ రూ. 3,000.?గ్రామ పార్టీ తరపున రూ. 10,000.?నాయకుడు ఎం.డి అంకూస్ రూ. 1,000 చొప్పున మొత్తం 19,000 రూపాయల నగదును బాధిత కుటుంబానికి అందజేశారు.?ఏ కష్టం వచ్చినా కుటుంబానికి అండగా ఉంటామని ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.?ఈ పరామర్శ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, సర్పంచ్ పులి రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బాషబోయిన రాజు, మాజీ సర్పంచ్ పెండ్యాల శ్రీలత సుధాకర్, వార్డు సభ్యుడు పెండ్యాల కార్తీక్ పాల్గొన్నారు. వీరితో పాటు గ్రామ నాయకులు బాషబోయిన రవి, పెండ్యాల రాజు, అల్లే రజినీకాంత్, గంగరబోయిన శ్రీధర్, అల్లే సాంబయ్య, బావు కుమార్, పోతరబోయిన మహేందర్, గుంపుల శ్రీను, పుట్టపాక బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతర తొలిరోజే విషాదం

## - జంపన్నవాగులో స్నానానికి దిగి భక్తుడు మృతి

**మేడారం ప్రజాజ్యోతి బృందం**

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ



మహా జాతరలో బుధవారం పుణ్యస్నానం ఆచరించడానికి జంపన్న వాగులోకి దిగిన భక్తుడు మృతి చెందాడు.దీంతో వారి కుటుంబసభ్యులు శోక సంద్రంలో మునిగారు. మంచిర్యాల జిల్లాకు చెందిన కిరణ్ కుటుంబసభ్యులతో కలిసి మేడారం మహా జాతరకు చేరుకున్న అనంతరం పుణ్య స్నానానికని జంపన్న వాగులోకి దిగగా నీటి ప్రవాహ వేగం అధికంగా ఉండడంతో కిరణ్ ప్రాణాలు కోల్పోయారు.రెస్క్యూ టీమ్ గాలింపులో కిరణ్ మృత దేహం లభ్యమైంది.కళ్ళ ముందే తమ కుటుంబ సభ్యుడి మృతదేహం చూసి వారి అరణ్య రోదనలు మిన్నంటాయి.ఈ సంఘటన చూసిన భక్తులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.

# అటవీ శాఖ చైర్మన్ క్యాలెండర్ ఆవిష్కరణ

**వాజేడు, జనవరి 28, (ప్రజాజ్యోతి):** మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర



అటవీశాఖ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య నూతన సంవత్సర క్యాలెండర్ ను వాజేడు మండలంలోని చంద్రుపట్ల గ్రామంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ కార్యదర్శి దాసరి మురహరి ఆధ్వర్యంలో కార్యకర్తలు, ఆయన అభిమానుల మధ్య బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తొంగల సత్యనారాయణ, వనపర్తి దేవయ్య, గడ్డం సత్యనారాయణ, తొంగల మహేష్, బగతు నరేంద్ర, దాసరి నాగేశ్వరరావు, దాసరి నరేష్, వనపర్తి నరేష్, దాసరి సుమన్, కుమ్మరి రాఘవులు, బగతు శ్రీకాంత్, జిమడ లక్ష్మణ్, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# కుమారుడి మొదటి పుట్టినరోజు వృద్ధాశ్రమంలో జరిపిన కొలిపాక నరేష్ మౌనిక దంపతులు

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 28 (ప్రజాజ్యోతి) :** కొడకండ్ల మండల కేంద్రానికి చెందిన కొలిపాక నరేష్ మౌనిక దంపతులు తమ కుమారుడు కొలిపాక మేధాన్ష్ మొదటి పుట్టినరోజు సందర్భంగా బుధవారం జనగామ జిల్లా గిర్నిగడ్డలోని రాజేశ్వరి వృద్ధాశ్రమంలో కొడకండ్ల మండలానికి చెందిన ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సుమారు రూ.4,000/- విలువైన నిత్యవసర వస్తువులను వృద్ధాశ్రమంలో నివసిస్తున్న దాదాపు 20 మంది వృద్ధులకు పంపిణీ చేయడంతో పాటు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, కొడకండ్ల మండలానికి చెందిన దాతలు కొలిపాక నరేష్ మౌనిక దంపతులు తమ కుమారుడి మొదటి పుట్టినరోజును ఇలాంటి వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమంగా నిర్వహించడం అత్యంత అభినందనీయమని తెలిపారు. ఇలాంటి సేవలు చేసే దాతలకు భగవంతుని దీవెనలు తప్పక ఉంటాయని అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాల్లో



భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ సభ్యులు చెన్న ఉపేందర్, ప్యారా లీగల్ వాలెంటరీ బేతపూడి శేఖర్, బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ సభ్యులు పసునూరి అరుణ్ గోపాల్, పసునూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# భోజన నాణ్యతలో నిబంధనలు పాటించాలి

## మోడల్ స్కూల్ భోజన, వసతి గృహాలను పరిశీలించిన తహశీల్దార్ రమేష్, ఎంపీడీవో అద్వైత

**ఖానాపురం/జనవరి: 27 (ప్రజా జ్యోతి) :** ఖానాపురం మండలం బుధరావుపేట మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాలను తహశీల్దార్ రమేష్, ఎంపీడీవో అద్వైత, ఎంఈఓ చరణ్ సింగ్ బుధవారం సందర్శించారు. సహాయక ఆయా నియామకంపై అభ్యర్థుల ఇంటర్వ్యూ నిర్వహించారు. హాస్టల్ గదులు, వంటగది, నిల్వ కేంద్రాలను తనిఖీ చేశారు. విద్యార్థుల తో కలిసి భోజన నాణ్యత, డైట్ మెనూ అమలు తీరును ఆరా తీశారు. పరిసరాలు పరిశీలించి పలు సూచనలు చేశారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యం, ఉపాధ్యాయ బోధన తీరును అడిగి తెలుసుకున్నారు. వసతి గదుల భద్రత, సౌకర్యాలపై అనుక్షణం అప్రమత్తంగా



వ్యవహరించాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు.

# మొండ్రాయి మాజీ సర్పంచ్ దౌపాటి నర్సయ్య మృతి

## కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

## మండల కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**కొడకండ్ల, జనవరి 28 (ప్రజాజ్యోతి) :** మండలంలోని మొండ్రాయి గ్రామ మాజీ సర్పంచ్ దౌపాటి నర్సయ్య బుధవారం మృతి చెందడంతో మొండ్రాయి గ్రామంలో విషాదం నెలకొంది, నర్సయ్య గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఆయన భార్య యంపిటిసిగా, ఆయన పాలకుర్తి దేవస్థానం డైరెక్టర్ గా పలుసేవలు చేసారని గుర్తు చేస్తూ గ్రామస్థులు సంతాపం వ్యక్తం చేసారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నరసయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలియజేశారు. నర్సయ్య మృతి తీరనిలోటని అన్నారు. దౌపాటి నర్సయ్య సర్పంచ్ గా, ఆయన భార్య ఎంపిటిసి గా చేసి గ్రామ అభివృద్ధికి కృషి చేశారని, ఆయన లేని లోటు బిఆర్ఎస్ పార్టీకి,



మొండ్రాయి గ్రామానికి తీరనిలోటని ఆయన విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ నర్సయ్య మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నర్సయ్య మృతి పట్ల వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు అధికారులు కుటుంబానికి తెలిపారు.

# మేడి తిరుపతి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన స్నేహితులు



**చెన్నారావుపేట జనవరి 28(ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలం, పాపయ్యపేట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మేడి తిరుపతి కుటుంబానికి పదవ తరగతి స్నేహితులు 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. చిన్నప్పటి నుండి తమతో పాటు కలిసి మెలిసి ఆడుతూ, పాడుతూ చదువుకున్న మేడి తిరుపతి లాంటి ఒక మంచి మిత్రుడు అనారోగ్యంతో అకాల మరణం చెందడం చాలా బాధాకరమని వారు తెలిపారు. మేడి తిరుపతి మాతో ఆటలాడుతూ గడిపిన క్షణాలు ఎన్నటికీ మర్చిపోలేనివని, పిల్లల భవిష్యత్తుకు, వారి కుటుంబానికి ఎల్లవేళలా స్నేహితులుగా తమ శాయ, శక్తుల అండగా ఉంటామని బాధాతప్త హృదయాలతో వెల్లడించారు.

# ప్రత్యేక క్యూ లైన్ లు ఏర్పాటు



**ఏటూర్ నాగారం జనవరి 28 ప్రజా జ్యోతి :** మేడారం సమ్మక్క సారలమ్మ జాతర 2026 సందర్భంగా భక్తులు కు సాధారణ దర్శనాల నిమిత్తం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు అమ్మవారి దర్శనాలు చేసుకునే విధంగా అధికారులు ఏర్పాటు చేశారు .తద్వారా సాధారణ భక్తులు అవలీలగా 40 నిమిషాల లోపు దర్శనాములు చేసుకోవడం జరుగుతుందని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకుల గూడెం కు చెందిన చింతల నాగభూషణం, తొర్రూరు మండల కేంద్రం కు చెందిన ఎర్ర కుమార్, హైదరాబాద్ కు చెందిన తన్మయి తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు,ప్రభుత్వం కల్పించిన ఈ సౌకర్యాలకు భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు, ఐటీడీఏ క్యాంపు కార్యాలయం ఎదురుగా ఈ క్యూలైన్లను ఏర్పాటు చేయడం జరిగింది, సో విశాలమైన ప్రాంగణంలో భక్తులకు సౌకర్యవంతంగా ఉండేవిధంగా ప్రవేశం, ఎగ్జిట్ లు రెండు వైపులా వేరువేరుగా ఏర్పాటు చేయడం జరిగింది, క్యూలైన్ల మధ్య మధ్యలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎన్ఎస్ఎస్, పోలీస్ సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారు, మరోవైపు అగ్నిమాపక సిబ్బంది జాతర సమయంలో ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా, భక్తులకు భక్తులకు దర్శనాలు చేసుకునే క్రమంలో తొక్కిసలాడు కాకుండా చర్యలు తీసుకుంటూ ఫైర్ బైకులపై పహారా కాస్తు ముందస్తుజాగ్రత్తలు తీసుకున్నారు. ఈరోజు గద్దెలపైకి కన్నెపల్లి గ్రామం నుండి ఊరేగింపుగా పూజారుల సమక్షంలో అధికారికంగా సారలమ్మ, పూనుగుండ్ల నుండి పగిడిద్దరాజు, కొండాయి నుండి గోవిందరాజులు గద్దెలపైకి చేరుకోనున్న నేపథ్యంలో పోలీస్ యంత్రాంగం దేవాదాయ రెవెన్యూ తదితర సిబ్బంది ప్రత్యేక మార్గాల ద్వారా సామాన్య భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయడం జరిగింది, రానున్న మూడు రోజుల్లో అధిక సంఖ్యలో భక్తులు శ్రీ అమ్మవారి దర్శనాలకు రానున్న నేపథ్యంలో అందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లపై జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉంది.

# ధర్మారావుపేట ప్రధానోపాధ్యాయురాలు శోభారాణికి ఘనంగా పదవీ విరమణ సన్మానం

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 27:** ధర్మారావుపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పర్లపల్లి శోభారాణి పదవీ విరమణ సందర్భంగా గ్రామ సర్పంచ్ పూజారి రాజేందర్ వార్డు సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పూజారి రాజేందర్ మాట్లాడుతూ, శోభారాణి తక్కువ కాలంలోనే పిల్లల మనస్సుల్లో చెరిగిపోని ముద్ర వేశారని అన్నారు. పిల్లలతో మమేకమై ఆటపాటల ద్వారా విద్యను బోధిస్తూ, వారికి అవసరమైన ఆట వస్తువులను కూడా సమకూర్చడం ఆమె సేవాభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు సుహాసిని, ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బిల్లా రఘునాథ్ రెడ్డి , రమేష్ , రాజేందర్ రవీందర్ పోతుల రచన్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గందే పద్మ పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు మద్దె దేవేందర్, బేతి సుజాత--రవీందర్, బాపని రాజయ్య గంపల కల్పనకుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని శోభారాణి శుభాకాంక్షలు తెలిపారు.




## సుద్దాల హెల్త్ సబ్ సెంటర్ సందర్శన

**జిల్లా వైద్య అధికారి డా:రజిత**



**కొనరావుపేట:జనవరి.28(ప్రజా జ్యోతి):**
కొనరావుపేట మండలం సుద్దాల హెల్త్ సబ్ సెంటర్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా: రజిత ,సందర్శించారు ఈ సందర్భంగా రికార్డులు తనిఖీ చేసి సిబ్బందికి సలహాలు సూచనలు చేశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా సిబ్బంది పని చేయాలని సూచించారు ఇందులో డా: చిరంజీవి, ఎం ఎల్ హెచ్ పి సిహెచ్ఓ బాలచంద్రం, కవిత ,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## దీతీం లో కొనసాగుతున్న చేరికలపర్వం రాజు



**వేములవాడ, జనవరి, 29:(ప్రజాజ్యోతి).**
వేములవాడ పట్టణానికి చెందిన 14వార్డు నుండి నిమ్మశేట్టి రాజు. బిఆర్ఎస్పార్టీకండువానువేములవాడనియోజకవర్గ,ఇన్చార్జ్,చల్మెడ.లక్ష్మీ నరసింహారావు,చేతులమీదుగా,కండువాకప్పుకున్నారు.కాంగ్రెస్అధికారంలోకి వచ్చి ప్రజలకు చేసింది ఏంలేదని.10 ఏళ్ల టిఆర్ఎస్ పాలనలో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని.. అభివృద్ధి కేవలం టిఆర్ఎస్ తోనే సాధ్యమని నమ్మి పార్టీలోకి చేరామన్నారు.. దాదాపు 200 మంది యువకులతో నిమ్మచెట్టి రాజు పార్టీలో చేరగా వారికి చెల్మెడ గారు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన ఏసిపి మాధవి

**జమ్మికుంట,జనవరి28 ( ప్రజాజ్యోతి ) :**
జమ్మికుంట మున్సిపాలిటీ లో నామినేషన్ కేంద్రాలను హుజురాబాద్ ఏసిపి మాధవి పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ,భద్రత ఏర్పాట్లపై అడిగి ఆమె తెలుసుకున్నారు .ఎన్నికల నిబంధనలు పగడ్బందీగా అమలు చేయాలని అభ్యర్థులకు ,ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు .ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకునేందుకు పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆయాజ్, జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్, ఎస్సై సతీష్, నాగరాజు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## కుడా చైర్మన్ ఇనుగాల చొరవతో జాతీయ రహదారిపై నూతన లైట్లు ఏర్పాటు

**మేడారం భక్తుల సౌకర్యం కోసం లైట్స్ ఏర్పాటు**

**ఆత్మకూరు, జనవరి 28 (ప్రజాజ్యోతి):**
కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి చొరవతో జాతీయ రహదారిపై సెంట్రల్ లైటింగ్ లో నూతన లైట్లు ఏర్పాటు చేశారు. మేడారం భక్తులకు రాత్రి పూట ఇబ్బంది కలుగవద్దని వారి సౌకర్యం కోసం లైట్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లైట్స్ ఏర్పాటు చేసిన ఆత్మకూర్ మేజర్ పంచాయతీ సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. మండల కేంద్రంలో జాతీయ రహదారి 163 పై, ఆర్ అండ్ బి రహదారిపై గత కొన్ని నెలలుగా పలుచోట్ల సెంట్రల్ లైటింగ్ పనిచేయకపోవడంతో మేడారం జాతర సందర్భంగా భక్తులు ఇబ్బందులు పడే అవకాశం ఉందని సమస్యను కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా నూతనంగా లైటులకు నిధులు మంజూరు చేయగా నూతన లైట్లను బుధవారం ఏర్పాటు



చేపించినట్లు సర్పంచ్ మహేశ్వరి రాజు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, సర్పంచ్, వార్డు సభ్యులు కుడా చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భయ్య కుమారస్వామి, పంచాయతీ సిబ్బంది పెరుమాండ్ల రాజు, గణిపాక శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం నామినేషన్ ప్రక్రియ

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్**




**జమ్మికుంట, జనవరి 28 (ప్రజాజ్యోతి):**
ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, ఎన్నికల విధుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా హుజురాబాద్, జమ్మికుంట మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటుచేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ బుధవారం సందర్శించారు. నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్, నామినేషన్ ఫారాలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఆయా వార్డు స్థానాలకు దాఖలైన నామినేషన్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, అప్పీళ్ల పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన తదితర ప్రక్రియలు పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దాఖలైన నామినేషన్ల వివరాలను జాగ్రత్తగా పరిశీలించుకుని, వెంటవెంటనే రోజు వారీగా టీ.పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. అభ్యర్థులు అన్ని వివరాలతో నామినేషన్ పత్రాలను దాఖలు చేసేలా హెల్ప్ డెస్క్ ద్వారా అవగాహన కల్పించాలని, వారి సందేహాలు నివృత్తి చేయాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి కట్టుబడి, మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఎన్నికల సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.. ఈ నెల 30వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చని సూచించారు. నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలన జరిపేలా అవసరమైన సిబ్బందిని నియమించామని అన్నారు. ఎన్నికల సంఘం నియమ, నిబంధనలను పక్కాగా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. కలెక్టర్ వెంట జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి. ఆయాజ్, హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్ ఉన్నారు.



## జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు జడ్పీహెచ్ఎస్ విద్యార్థుల ఎంపిక

**చొప్పదండి ,జనవరి 28 (ప్రజాజ్యోతి):**
మహారాష్ట్ర, నాందేడ్ లో ఈనెల 29 నుండి జరిగే ఎస్ జి ఎఫ్ జాతీయ స్థాయి నెట్ బాల్ (అండర్ 14 ) విభాగంలో పాల్గొనే తెలంగాణ రాష్ట్ర బాలుర, బాలికల జట్లకు చొప్పదండి జెడ్ పి హెచ్ ఎస్ (బాలురు) విద్యార్థులు పిట్టల మమత, బండ ప్రవీణ్ కుమార్ ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి తెలిపారు. ఈ విద్యార్థులు ఈ నెల 16 తేదీన ఖమ్మంలో జరిగిన రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్ల తరపున పాల్గొని చక్కటి ప్రతిభ కనపరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. జాతీయస్థాయి పోటీలలో పాల్గొనే విద్యార్థులను, వీరికి శిక్షణ ఇచ్చిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కె. కృష్ణ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి, ఎస్సీ సంక్షేమ హాస్టల్ వార్డెన్ ఏ. సత్యనారాయణ అభినందించారు. క్రీడలను ప్రోత్సహిస్తు



జాతీయ, రాష్ట్ర క్రీడాకారులను తయారు చేస్తు చొప్పదండి మండలానికి పేరు తెస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ కె కృష్ణను, విద్యార్థులను మండల విద్యాధికారి ( మండల ఎస్జీఎఫ్ చైర్మన్) పి. మోహన్ ప్రత్యేకంగా అభినందించారు.